# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 262 పేజీలు - 6 మంగళవారం 13 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.







## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు

### బిజినెస్ రౌండ్ టేబుల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పిలుపుకు టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలత

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్12:** వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో ఈ మేరకు కొరియా టెక్స్ టైల్ ఫెడరేషన్ సానుకూ లంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు.కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం ప్రసంగిస్తూ టెక్స్‌టైల్ రంగం విస్తృతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతోపాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.యంగాన్ కార్పొరేషన్ చైర్మన్ కియాక్ సంగ్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా సమావేశంలో ఉన్నారు.

## దేశంలో ఖనిజ సంపదకు లోటు లేదు: కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 12:** భారతదేశంలో ఖనిజ సంపదలకు ఎలాంటి లోటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కానీ ఇంతవరకు వివిధ కారణాలతో.. అనుకున్నంతగా ఆ సామర్థ్యాన్ని అందిపుచ్చుకోలేదన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకుని 2015లో ప్రధాని మోడీ నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్(ఎన్ఎంఈటీ)ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. న్యూఢిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో సోమవారం జరిగిన 6వ నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఎక్స్-అఫీషియో చైర్మన్ హెూదాలో కిషన్ రెడ్డి మాట్లాడారు. భారతదేశంలో ఖనిజాల ఎక్స్‌ప్లొరేషన్‌కు సంబంధించి భవిష్యత్తులో మరింత సానుకూల ముందడుగు వేయబోతున్నామని స్పష్టం చేశారు. ఎన్ఎంఈటీ సంస్థ ద్వారా ఖనిజాల ఎక్స్‌ప్లొరేషన్లో ఏటేటా పురోగతి సాధిస్తున్నామన్నారు. రాష్ట్రాలు ఎన్ఎంఈటీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు.రానున్న రోజుల్లో దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు.. స్టార్టప్ లను ప్రోత్సహించడం, ప్రైవేట్ రంగానికి అవసరమైన సహకారాన్ని అందించడం వంటి ప్రణాళికలను సిద్ధం చేస్తూ ముందుకెళ్తున్నామన్నారు. సాంకేతికతకు

వివరాలు 2లో

## సుప్రీంలో కవితకు దక్కని ఊరట

- మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ
- విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన ధర్మాసనం






## రాష్ట్రంలో విద్యుత్ కోతలు

- పులికల్ దళితవాడే ఇందుకు నిదర్శనం
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 12:** రాష్ట్రంలో విద్యుత్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోజుల తరబడి కరెంట్ ఉండడం లేదు. తెలంగాణలో కరెంట్ కోతల్లేవని, అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే కరెంట్ కోతలపై ప్రభుత్వం అబద్ధాలాడుతోంది అనడానికి ఈ ఘటనే నిదర్శనం అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం పులికల్ గ్రామంలోని దళిత వాడలో గత వారం రోజులుగా కరెంట్ లేదు. దళిత కుటుంబాలన్నీ చీకట్లోనే ఉంటున్నాయి. గ్రామంలోని ఇతర బీసీ కాలనీల్లో కరెంట్ ఉన్నప్పటికీ, దళిత వాడలో

వివరాలు 2లో



## పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండ కోట ముస్తాబు

### ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి
### 15న తొలిసారి జెండా ఎగురేయనున్న సిఎం రేవంత్


**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 12 :** రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్ర్య వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకుమారి సోమవారం పరిశీలించారు.అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్ర్య

వివరాలు 2లో




## దక్షిణ భారత దేశంలోనే పెద్ద బౌద్ధ స్థూపం

- భక్త రామదాసు జన్మస్థలం, పాలేరు రిజర్వాయర్
- మూడింటినీ పర్యాటక కేంద్రాలుగా మారుస్తం
- డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం
- నేలకొండపల్లిలో మంత్రులు పొంగులేటి, జూపల్లితో కలిసి పర్యటన



## ఎమ్మెల్సీ ఎన్నికలపై వైఎస్ జగన్ ఫోకస్

### జడ్పీటీసీ, ఎంపీటీసీలతో రెండ్రోజుల పాటు భేటీ

**తొలి అక్షరం/అమరావతి,ఆగస్టు 12:** ఉమ్మడి విశాఖలో ఎమ్మెల్సీ ఎన్నికలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోకస్ పెట్టారు. ఈక్రమంలోనే ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో వైఎస్ జగన్ వరుసగా రేపు, ఎల్లుండి సమావేశం కాబోతున్నారు. కాగా, విశాఖ ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీ ఎన్నికపై వైఎస్ జగన్ దృష్టిసారించారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఉమ్మడి విశాఖలో ఐదు నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీలతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. కాగా.. మంగళ,బుధవారాల్లో మిగిలిన నియోజకవర్గాల నేతలు ఆయన సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ కారణంగా ఇతర నాయకులు జగన్‌ను కలిసేందుకు అవకాశంలేదని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది. ఇక, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నేడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం వైఎస్సార్‌సీపీదేనని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో భారీగా డెంగ్యూ కేసులు




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 12 :** తెలంగాణలో భారీగా డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా తెలంగాణలో సీజనల్ వ్యాధులు మొదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా జ్వరాలు ప్రబలుతున్నాయి.ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ కేసులు నమోదు అవుతున్నాయి. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో కక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లో రోజు రోజుకి డెంగ్యూ కేసులు పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలోనే ఉస్మానియా, గాంధీ, ఫీవర్, నిలోఫర్ ఆసుపత్రులలో ఓపీల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది.ఇందులో కొందరు రోగులు జ్వరం భారిన పడి మరణిస్తున్నారు. నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో వెయ్యికి పైగా ఓపీలు రిజిస్టర్ అయ్యాయని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఓపీలు పెరగడంతో ఆసుపత్రులలో వైద్యులు, బెడ్ల కొరత ఉందని రోగులు వాపోతున్నారు. సీజనల్ వ్యాధుల భారిన పడిన రోగులు ఆసుపత్రలకు క్యూ కడుతున్నారని, దీని కోసం ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోందని ఓ వైద్యాధికారి తెలిపారు. ఇక తెలంగాణలో ఈ ఏడాది జనవరి నుంచి ఈ నెల 4 వరకు 2,847 డెంగ్యూల కేసులు నమోదు అయ్యాయని, అందులో హైదరాబాద్‌లో 1101, ఖమ్మం 287, మేడ్చల్ 268, సూర్యాపేటలో 217 డెంగ్యూ కేసులు నమోదు కాగా.. జులై 14 నాటికి తెలంగాణలో 6,500 టైఫాయిడ్, 140 మలేరియా కేసులు నమోదు అయ్యాయని వైద్యశాఖ నివేదిక వెల్లడించింది.

# పూజా ఖేడ్కర్‌కు ఢిల్లీ హైకోర్టులో ఉపశమనం

**- అరెస్ట్ చేయకుండా స్టే విధించిన కోర్టు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 12 :** నకిలీ ధృవపత్రాలతో ఐఏఎస్ ఉద్యోగం పొందిందన్న ఆరోపణ ఎదుర్కొంటున్న పూజా ఖేడ్కర్ కు ఢిల్లీ హైకోర్టు నుంచి ఉపశమనం లభించింది. ఆమె అరెస్టుపై స్టే ఇచ్చింది. సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో నకిలీ ధృవపత్రాలతో ఉత్తీర్ణత సాధించిందన్న ఆరోపణపై ఢిల్లీ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా ముందస్తు బెయిలు కోరుతూ పూజా ఖేడ్కర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఆమె అరెస్టుపై ఆగస్టు 21 వరకు స్టే ఇచ్చింది కోర్టు. అంతేకాక ఊరట ఇవ్వడాన్ని నిరాకరించిన ట్రయల్ కోర్టు తీర్పును తప్పుపట్టింది. ఇదివరలో పూజా ఖేడ్కర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషన్ ను పటియాలా హౌజ్ కోర్టు కొట్టివేసింది. దాంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు.

# బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

**- చేజారిన నకిరేకల్ మున్సిపాలిటీ**

**తొలి అక్షరం/నల్లగొండ,ఆగస్టు 12 :** నకిరేకల్‌లో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పాగ వేసింది. నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా.. వారిలో 16 మంది అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా నిలిచారు. మిగిలిన నలుగురు సభ్యులు ఈ అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నకరేకల్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. దీంతో నకిరేకల్ మున్సిపల్ పీఠం హస్తం పార్టీకి దక్కుతుంది. ఎమ్మెల్యే వేముల వీరేశం అవిశ్వాసంలో చక్రం తిప్పాడు. త్వరలోనే నకలిరేకల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుంచి కొత్త చైర్మన్ ఎన్నిక కానుంది.

# సుప్రీంలో కవితకు దక్కని ఊరట

**- మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ**

**- ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ**

**- విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన దర్మాసనం**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 12:** ఢిల్లీ మద్యం విధానం కేసులో కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు 20కి వాయిదా వేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం కవిత దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది.కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. కవితపై మోపిన అభియోగాలు నిరాధారమైనవని, ఆమె అయిదు నెలలుగా జైలు లో ఉన్నారని, కవితకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. దీనికి న్యాయస్థానం స్పందిస్తూ ప్రతివాదుల వాదనలు వినకుండా ఇప్పటికిప్పుడు మధ్యంతర బెయిల్ ఇవ్వడం కుదరదని పేర్కొంది. ఈడీ, సీబీఐలకు న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది.

# రాష్ట్రంలో విద్యుత్ కోతలు

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం కరెంట్ లేదు. విషయంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దళిత వాడలో వారం రోజులుగా కరెంట్ లేదు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జర చూడండి అని కేటీఆర్ ట్వీట్ చేశారు.దళిత వాడ ప్రజలు గ్రామ సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. మాదిగలంటే ప్రభుత్వానికి ఇంత చిన్నచూపా..? అని నిలదీస్తున్నారు. బీసీ కాలనీల్లో కరెంట్ ఉంది. సర్పంచ్ కూడా మా కాలనీకి రావడం లేదు. ఇప్పటికే అధికారులను అడిగాం.. కానీ పట్టించుకోవడం లేదు.. కరెంట్ లేకపోవడంతో కాలనీలోకి పాములు వచ్చినా కనిపించడం లేదని,ఇప్పుడే ఒక పామును చంపామని దళితులు వాపోయారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండ కోట ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.



# 16న నగరానికి ఉపరాష్ట్రపతి రాక

**- ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 12 :** ఈ నెల 16వ తేదీన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ రాష్ట్ర పర్యటనకు వస్తున్నందున తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటనకు సంబంధించి అధికారులతో సీఎస్ సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. 17న ఉదయం ఢిల్లీకి తిరుగు ప్రయాణం వరకు సంబంధిత విభాగాల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ ఆదేశించారు. పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్త్ చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ పర్యటనలో సరిపడా వైద్య సిబ్బందితో వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. భారత ఉపరాష్ట్రపతి ప్రయాణించే దారిలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని శాఖకు సూచించారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టీఎస్ఎస్ పీడీసీఎల్ యం.డిని ఆదేశించారు. అదే విధంగా అగ్నిమాపక శాఖ విభాగం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, ,, ÷ర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ అలీ, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు, ఖీఉఎ ఒతిసూనీసబి అధికారులు పాల్గొన్నారు.

# అప్పుడు కలెక్షన్ సెంటర్లు - ఇప్పుడు కాల్ సెంటర్లు

**- కాలమైతే మీ ఖాతాలో .. కరువు వస్తే పక్కోడి ఖాతాలో వేసే నైజం మీది - మీరు బస్సులు ఆర్డర్ చేస్తే .. మేము రిబ్బన్ కట్ చేశామా...? మీ హయంలో ఒక్క బస్సు అయినా కొనుగోలు చేశారా..? - రుణమాఫీ పై మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్**

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 12 :** హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు అరకొరగా చేసిన పంట రుణమాఫీ కూడా 3 లక్షల మంది అర్హులైన రైతులకు అమలు కాలేదు. సాంకేతిక సమస్యలు చూయించి ఆ రైతులకు రుణాలను మాఫీ చేయలేదు. ఆ విషయం హరీష్ రావుకు కూడా తెలుసు. త్వరలో ఆ రైతులకు రుణమాఫీ చేస్తామని స్వయంగా పత్రికా ప్రకటన హరీష్ రావు విడుదల చేశారు. కానీ చేయలేదు. రుణమాఫీ కాక, బ్యాంకులు వేల మంది రైతులను బ్లాక్ లిస్టులో పెట్టి కొత్త రుణాలు పుట్టకుండా చేశాయి. అప్పుడు హరీష్ రావు ఎక్కడున్నారు? ఏ కలుగులో దాచుకున్నారు? అవమానాలు భరించలేక మహబూబాబాద్ లో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. కనీసం హరీష్ రావు పరామర్శించాడా..?అప్పుడే హరీష్ రావు కాల్ సెంటర్ పెట్టుకొని ఈ పని చేసి ఉంటే బాగుండేది. ఇప్పుడు మా ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తుంది. ఇప్పటికే లక్ష రూపాయలు, లక్షా 50 వేల రూపాయల వరకు రుణమాఫీ పూర్తి చేశాం. సాంకేతిక లేక ఇతర సమస్యలతో రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్నదాతలకు హామీ ఇచ్చింది. ఒక్క నెల రోజుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రేషన్ కార్డు లేని వాళ్ళకి, సాంకేతిక సమస్య ఉన్నవాళ్లకి రుణమాఫీ చేస్తామని చెప్పాము. అందుకే రైతులు నిశ్చింతగా ఉన్నారు. వాళ్ళకి లేని తొందర హరీష్ రావుకి ఎందుకు..? సకాలంలో రైతులకు రుణమాఫీ చేసి తీరుతాం.మీ హయాంలో పంటల బీమా లేదు దీనివల్ల రైతులకు పంట నష్టపరిహారం అందలేదు. దీంతో చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు వచ్చి అడ్డా మీద కూలీలుగా మారారు. అప్పుడే కాల్ సెంటర్ పెట్టి ఉంటే రైతులకు ఎంతో కొంత లబ్ధి జరిగేది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ఇప్పుడు కాల్ సెంటర్ పెడితే ఏం లాభం.మేము ఆరు చందమామలు పెట్టాం మూడు సూర్యులను పెట్టాం.. కాంగ్రెస్ ఆగం చేస్తున్నట్లు మీరు మాట్లాడుతున్నారు. మీరు బస్ లు ఆర్డర్ లు చేస్తే.. మేము రిబ్బన్ కట్ చేశామా?మీ హయంలో ఒక్క బస్సు అయినా కొనుగోలు చేశారా..?ఒకవేళ అదే నిజమైతే మీకే క్రెడిట్ ఇస్తాం. కానీ మీరు తెచ్చిన ఆరు లక్షల కోట్ల అప్పులకు ఎవరు వడ్డీలు చెల్లిస్తున్నారు..? అది కూడా మీరే చెల్లించండి ఆ క్రెడిట్ కూడా మీరే తీసుకోండి.కాలమైతే మీ ఖాతాలో.. కరువు వస్తే పక్కోడి ఖాతాలో వేసే నైజం మీది. అప్పులకైతే బాధ్యత వహించారట అభివృద్ధి కార్యక్రమాలు మాత్రం మాయే అని డబ్బా కొట్టుకుంటున్నారు.



ఇదేమి రాజకీయం..?ఇరిగేషన్ మంత్రిగా, ఆర్థిక మంత్రిగా, మార్కెటింగ్ శాఖ మంత్రిగా, మైనింగ్ మంత్రిగా, ఆరోగ్య శాఖ మంత్రిగా అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించడంలో కీలక పాత్ర పోషించిన హరీష్ రావు ఇప్పుడు కాల్ సెంటర్ లో అంటూ కహానీలు చెప్తున్నాడు. అప్పుడు కలెక్షన్స్ సెంటర్లు ఇప్పుడు కాల్ సెంటర్లు...రేపు రోడ్డు సెంటర్ లో నిలబడాలి. ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా మీ అహంకారం మాత్రం తగ్గలేదు.

---

# దేశంలో ఖనిజ సంపదకు లోటు లేదు: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పెద్దపీట వేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సంపూర్ణ సహకారం అందించేందుకు కృషిచేస్తామన్నారు. సహకార సమాఖ్య విధానంలో అన్ని రాష్ట్రాలను కలుపుకుని ముందుకెళ్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్ఎంఈటీ ద్వారా చేపట్టిన వివిధ కార్యకలాపాలను, ప్రాజెక్టులను ఈ సందర్భంగా కేంద్రమంత్రి వివరించారు. నేషనల్ జియోసైన్స్ డేటా రిపాజిటరీ పోర్టల్ ద్వారా.. ఎక్స్‌ప్లోరేషన్ ద్వారా సాధించిన పురోగతిని అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో ఈ రంగంలో మరింత పురోగతి సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు.. కేంద్ర అటామిక్ ఎనర్జీ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ దూబే మాట్లాడుతూ.. దేశంలో ఖనిజాల సామర్థ్యాన్ని వెలికితీసేందుకు రాష్ట్రాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, పరస్పర సహకారంతో జాతి నిర్మాణానికి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ గనుల మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గనుల రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోందన్నారు. ఎన్ఎంఈటీ తరహాలో.. ఆంధ్రప్రదేశ్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ట్రస్ట్(మెఈఆర్ఐటీ) ను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఆఫ్‌షోర్ మైనింగ్, క్రిటికల్ మినరల్స్ ఎక్స్‌ప్లోరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వెల్లడించారు. కాగా, ఏపీ తరహాలోనే మిగిలిన రాష్ట్రాలు ఇలాంటి ఆలోచనలతో ఎక్స్‌ప్లోరేషన్ కు ప్రోత్సాహాన్ని అందించాలని కిషన్ రెడ్డి సూచించారు. **హర్ ఘర్ తిరంగ.. అందరి బాధ్యత...** హర్ ఘర్ తిరంగా.. అందరి బాధ్యత అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని ఆయన కోరారు. హర్ ఘర్ తిరంగలో భాగంగా.. హైదరాబాద్ లోని తన నివాసంపై కిషన్ రెడ్డి దంపతులు జాతీయ జెండాను ఎగురవేశారు. మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాలు తిరంగా ర్యాలీలు నిర్వహించి.. ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలన్నారు. దేశ సమైక్యతను కాపాడుకునే ఈ ఉత్సవంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. ఆగస్టు 9న దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆగస్టు 15 వరకు కొనసాగనుందని చెప్పారు.

# కెసిఆర్ సంకల్పంతోనే సీతారామ పూర్తి

**- కాంగ్రెస్ 7 నెలల్లోనే ప్రాజెక్ట్ పూర్తి చేసినట్లు బిల్డప్**

**- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 12 :** సీతారామ ఎత్తిపోతల పథకం కేసీఆర్‌కు ఇష్టమైన ప్రాజెక్టు అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు కరవు బాధలు తీర్చాలని సీతారామ ప్రాజెక్టు కోసం సంకల్పం చేసింది కేసీఆర్ అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా దాన్ని నిర్మించాలను కున్నారని చెప్పారు. '8 నెలల్లో సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందా? కాంగ్రెస్ నేతలు పరాన్న జీవులుగా ప్రవర్తిస్తున్నారు. వారి ప్రవర్తనతో ప్రజలు నవ్వుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు పోటీపడి పర్యటనలు చేస్తున్నారు. మేము ఇచ్చిన ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పుకొంటు న్నారు. మేము చేసిన ప్రతి మంచి పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పుకొంటున్నారు. కేసీఆర్ కాకుండా సీతారామ ప్రాజెక్టును వేరేవారు రూపకల్పన చేసి ఉంటే అంత బాగా ఉండేదా? కాంగ్రెస్ పాలనలో ఖమ్మం జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదు. కానీ, కేసీఆర్ ఈ జిల్లాలో రెండు పంటలు పండే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేశారు. వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆలోచన చేశారు. 8 ప్యాకేజీల్లో 5 భారాస ప్రభుత్వం చేసిందే. మరో 3 ప్యాకేజీల్లో 80 శాతం పనులు మేమే పూర్తి చేశాం' అని హరీశ్‌రావు తెలిపారు.

# దక్షిణ భారత దేశంలోనే పెద్ద బౌద్ధ స్థూపం

**- భక్త రామదాసు జన్మస్థలం, పాలేరు రిజర్వాయర్**

**- మూడింటినీ పర్యాటక కేంద్రాలుగా మారుస్తం**

**- డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం**

**- నేలకొండపల్లిలో మంత్రులు పొంగులేటి, జూపల్లితో కలిసి పర్యటన**



**తొలి అక్షరం/ఖమ్మం,ఆగస్టు 12 :** నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపం ఒకటో శతాబ్దం నాటిదని, 8 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ స్థూపం దక్షిణ భారత దేశంలోనే పెద్దదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఆయన మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి బౌద్ధస్థూపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ బుద్ధిస్ట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. అండర్ గ్రౌండ్లో ఆనాటికి సంబంధించిన శిలలు ఉన్నాయన్నారు. బౌద్ధ స్థూపాన్ని ఇండియాలనే ది బెస్ట్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అభివృద్ధి కి కావలసిన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఇందుకోసం డీపీఆర్ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. నేలకొండ పల్లికి మరో ప్రత్యేకత ఉందని, భక్తరామదాసు జన్మస్థలమని దానిని మరింత అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్ కూడా ప్రత్యేకత అని ఈ మూడింటిని అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకులను విశేషంగా ఆకర్షించవచ్చున్నారు. తమ ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి పర్యటకులను నేలకొండపల్లి ఆకర్షిస్తోందని, ఇంకా ఎక్కువ మంది ఈ కేంద్రాలను సందర్శించేలా వసతులు మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# నాగార్జున సాగర్ డ్యాం క్రస్ట్ గేట్లు మూసివేత..



**తొలి అక్షరం/నల్లగొండ,ఆగస్టు 12 :** నాగార్జునసాగర్ డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదలను అధికారులు నిలుపుదల చేశారు. సోమవారం మధ్యాహ్నం వరకు 18 గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అనంతరం అన్ని గేట్లను మూసివేశారు. మధ్యాహ్నం వరకు క్రస్ట్ గేట్ల ద్వారా 1.43 లక్షల క్యూసెక్కులు, ఎడమ కాలువకు 8,541 క్యూసెక్కులు, కుడికాలువకు 3937 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా 29,273 క్యూసెక్కుల నీటిని వదిలారు. కాగా, నాగార్జునసాగర్ పూర్తి నీటిమట్టం 590 అడుగులకుగాను ప్రస్తుతం 588.80 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా గరిష్ఠ నీటినిల్వ 312.50 టీఎంసీలు కాగా, ఇప్పుడు 305.46 టీఎంసీలులు ఉన్నాయి. **సాగర్‌లో ఏపీ అధికారుల దౌర్జన్యం..** నాగార్జునసాగర్ డ్యామ్ పైనుంచి క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్లడానికి ఏర్పాటు చేసిన గేటు తాళాన్ని ఆంధ్రా అధికారులు ధ్వంసం చేశారు. క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్లడానికి అనువుగా కొన్నేండ్ల క్రితం వాక్‌వే బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. దానికి ఆంధ్రా, తెలంగాణ రెండు వైపులా గేట్లు ఏర్పాటు చేయగా నిర్వహణ పూర్తిగా తెలంగాణ అధికారులు చేపడుతున్నారు.వాక్‌వే బ్రిడ్జి గేట్‌కు తాళం వేసి ఉండటంతో తెలంగాణ ఎన్నెస్పీ అధికారులను తాళం చెవి అడిగారు. దాంతో వారు కొంత సమయం పడుతుందని చెప్పడంతో ఆంధ్రా అధికారులు దౌర్జన్యంతో గేట్ తాళం పగులగొట్టి వాక్‌వే బ్రిడ్జి మీదికి వెళ్లిపోయారు.13వ గేట్ వరకు తమ ఆధీనంలో ఉన్నదంటూ తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని తెలంగాణ ఉద్యోగులు వాపోతున్నారు. డ్యామ్‌పై కంట్రోల్ రూమ్ 26వ గేట్ అవతల ఉన్నదని అక్కడికి వెళ్లి డ్యూటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫొటోలు, వీడియోలు ఉన్నతాధికారులకు పంపించినట్టు సమాచారం. ఈ ఘటనపై ఈఈ మల్లికార్జునరావును వివరణ కోరగా ఆంధ్రా అధికారులు తాళం పగులగొట్టిన విషయం తన దృష్టికి వచ్చిందన్నా రు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్య లు తీసుకుంటామని తెలిపారు. డ్యామ్‌పై పహారా కాస్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆంధ్రా నుంచి ఎవరు వచ్చినా అనుమతిస్తున్నది.

## పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు

### - 75 మంది విద్యార్థిని, విద్యార్థులకు టై,బెల్ట్‌ల ఉచిత పంపిణీ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్12:** నెక్కొండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థినిల కు పదోన్నతి పొందిన జాన్ నాయక్, ఐలయ్యలు ఉచితముగా టై,బెల్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లురంగారావు పాల్గొని అభినందించడం తోపాటు పదోన్నతి పొందిన ఉపాద్యాయులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా వారి సొంత ఖర్చులతో పాఠ శాలలో 75 మంది విద్యార్థులకు టై బెల్ట్ లను పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని కొనియాడారు.గతములో కూడా ఈ పాఠశాల ఉపాద్యాయులు టై,బెల్ట్ లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినదని అలాగే ఇటు వంటి స్ఫూర్తిని కొన సాగిస్తు పేద మధ్య తరగతి విద్యార్థి నీ విద్యార్థుల సర్వతో ముఖాభి వృద్ధికి పాటుపడాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మ న్ లావణ్య,ఉపాద్యాయులు భిక్షపతి,భారతి,భద్రు, రాజేందర్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా నీలారపు నరేందర్ యాదవ్



**తొలి అక్షరం/చెన్నరావుపేట(నర్సంపేట),ఆగస్ట్12:** బీసీ సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశా ల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నీలారపు నరేందర్ యాదవ్‌ను వరంగల్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నీలా రపు నరేందర్ యాదవ్ మాట్లాడుతూ..ఈ నానియామకానికి సహక రించిన రాష్ట్ర,జిల్లా,నియోజక వర్గ నాయకులందరికినా హృదయ పూర్వకకృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదేవిధంగా జిల్లాలో బీసీ లను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్,చెన్నూరి రవి,నర్సం పేట పట్టణ నాయకులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్,బేతి భాస్కర్,ఓడపెల్లి రమేష్,ఆవుల పృథ్వీరాజ్,శీరంశెట్టి రాజేందర్,మర్రి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గజవెల్లి సత్యనారాయణ స్వామికి డా.సి నారాయణ రెడ్డి అవార్డు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్12:** నాడు త్యాగరాయ గాన సభ చిక్కడ పల్లి,హైదరాబాద్ లో తెలుగు బాషా చైతన్య సమితి,త్యాగరాయ గానసభ సంయుక్త ఆద్వర్యంలో గజవెళ్ళి సత్యనారాయణ స్వామి హైదరాబాద్,వృత్తి రీత్య ఆడిటర్, ప్రముఖ కవి,రచయిత కి విశిష్ట అవార్డు డా.సి.నారాయణ రెడ్డి పురస్కారాన్ని ఆ సంస్థ బాధ్యులు డా.ఏనుగు నరసింహారెడ్డి,గంటా మనోహర్ రెడ్డి,డా.ఎన్. బాలాచారి, తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి,కళా జనర్ధానమూర్తి తదితరులు వారి ద్వారా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా చాతాద శ్రీ వైష్ణవ కులస్తుడిగా వివిధ పదవులు అలంకరించిన మేధావులు,సంగం లో దాతలు సమాజ సేవలో ముందుండి,తనకు తోచిన ఆర్థిక సహకారం అందిస్తూ అందరి మన్ననలు పొందిన మహోన్నత వ్యక్తి అని ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవాధ్యక్షులు దాస్యం,రంగనాథ స్వామి,న్యాయవాది ఒక ప్రకటనలో తెలిపారు.

# గుండెపుడి పంచాయతీ సెక్రటరీ వెంకన్నకి ఘనంగా వీడ్కోలు సమావేశం

### - గుండెపుడి నూతన పంచాయతీ సెక్రటరీగా గంధం కృష్ణ - బిఆర్ఎస్ నాయకులు చిరంజీవి రవి గ్రామ సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం




**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్ట్12:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ సెక్రటరీగా కొడుపుగంటి వెంకన్న గ్రామానికి చేసిన సేవలు మర్చిపోలేనివి అని గ్రామ మాజీ ఎంపీటీసీ పులుసు రజిత చిరంజీవి అన్నారు.ఇన్ని రోజులు గ్రామంలో ఒక సభ్యుడిగా కలిసిపోయి పనిచేసి ఇప్పుడు ఇక్కడ నుంచి వేరే దగ్గరికి వెళ్తుంటే గ్రామ సిబ్బంది సైతం బాధపడ్డారనీ అన్నారు.పని కావాలంటే అధికార పక్షమా ప్రతిపక్షం మా అని బేధ అభిప్రాయాలు చూడకుండా పేద ప్రజలకు సైతం నిరంతరం అందుబాటులో ఉండి పనిచేసిన వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.అలాగే కొత్తగా గుండెపూడి గ్రామానికి వచ్చిన నూతన పంచాయతీ కార్య దర్శి గంధం కృష్ణను శాలువా కప్పి ఆహ్వానించారు.అలాగే గత కార్యదర్శి ఏ విధంగా అయితే ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ గ్రామ అభివృద్ధిలో ఏ విధంగా సహకరించాడో అదేవిధంగా మీరు కూడా గ్రామంలో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద ఎప్పటికప్పుడు పరిష్కారం చూపే దిశగా అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పులుసు చిరంజీవి,బోడపట్ల రవి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు గడ్డం ఉప్పిరెడ్డి,యాకూబ్,నాగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాణోత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహణ

### - రమేష్ నాయక్ లేఖ పై స్పందించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి - మెడికల్ క్యాంప్ నిర్వహణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్12:** పేద ప్రజల ఆరోగ్య విషయంలో ఒక్క అడుగు ముందుగా ఆలోచించి మండల కేంద్రంలో ని పలు గ్రామాల్లో విష జ్వరా లు ఎక్కువగా ప్రబలడం అలాగే డెంగ్యూ,మలేరియా లాంటి విషజ్వరాలు ఎక్కువ గా ఉండటంవలన జిల్లాకలెక్టర్ కి బానోత్ రమేష్ నాయక్ పలు గ్రామంలో హెల్త్ అండ్ మెడికల్ క్యాంపు నిర్వహించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి సంబంధిత శాఖ అధికారులను మండల కేంద్రం పరిధిలోని గ్రామాల్లోని హెల్త్ క్యాంపుల నిర్వహణ చేపట్టాలని ఆదేశించడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో డా ప్రకాష్, డా.అర్చన, డా.సుమన్,డా.సుధ,రమాదేవి,సుజాత ప్రవళిక,లలిత, సోనా, గ్రామపంచాయితీ కార్యదర్శి పెంటయ్య, ఇతర సిబ్బందితో మెడికల్ అండ్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 110 మంది ఓపి పేషెంట్ ను పరిశీలించి వారికి జ్వరం,దగ్గు ఇతర వాటికి సంబంధించిన టాబ్లెట్స్,అలాగే బ్లడ్ టెస్ట్ 35 శాంపిల్స్, బీపీ అండ్ షుగర్ టెస్ట్ లు నిర్వహించారు.అంతే కాకుండా కీళ్ల నొప్పులు ఉన్న వారికి యూరిక్ యాసిడ్ లాంటి అనేక మంది రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. గ్రామ ప్రజల సమస్యలపై వారి ఆరోగ్యాలపై ఎల్లప్పుడూ స్పందించే రమేష్ నాయక్ నీ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అభినందిం చడం జరిగింది.ఇదివరకే బొల్లి కొండ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ పర్యటించి పలు సమస్యల పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించి రమేష్ నాయక్ ఇంటిని సందర్శించిన విషయం తెలిసిందే. అలాగే ప్రతిక్షణం గ్రామం కోసం గ్రామ ప్రజల కోసం గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు అనునిత్యం శ్రమించే ఇంత గొప్ప ఆలోచన కలిగిన రమేష్ నాయక్ ని గ్రామంలోని ప్రజలందరూ వైద్య సిబ్బంది అభినందించారు.





# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి కన్నీటి వీడ్కోలు

### - ఉపాధ్యాయుడిపై పూల వర్షం కురిపించిన పూర్వ విద్యార్థులు,తండావాసులు - కుమార్ సేవలను జీవితాంతం గుర్తు పెట్టుకుంటాం
### - 12 సంవత్సరాల అనుబంధం జీన్య తండాతో విద్యార్థుల ఎదుగుదల ఉపాధ్యాయునికి వెలకట్టలేని ఆనందం - బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు పసునూరి కుమార్





**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్ట్12:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వీరారం గ్రామపంచాయతీ జీన్య తండా ప్రాథమిక పాఠశాలలో గత 12 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా ఎనలేని సేవలను అందించిన కుమార్ సార్ ను జీన్య తండా పూర్వ విద్యార్థులు,విద్యార్థులు,తండావాసులు, యువకులు యూత్ అసోసియేషన్ తరపున వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వర్షంలోనే తడుస్తూ ఉపాధ్యాయుని తండా నుండి పాఠశాల వరకు పూల వర్షం కురిపించారు.బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు కుమార్ సార్ సైతం తండావాసులు చూపిస్తున్న ప్రేమను చూసి మంత్రముగ్ధుడయ్యారు.పూర్వ విద్యార్థులు,తండావాసులు సాలువలు కప్పి, పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేసి జ్ఞాపకంగా బహుమతులు అందజేశారు.పూర్వ విద్యార్థులు యువకులు మాట్లాడుతూ....జీన్య తండా ప్రాథమిక పాఠశాల తో కుమార్ సార్ కు 12 సంవత్సరాల విడదీయరాని అనుబంధం జీన్య తండా ప్రజలతో ఏర్పడిందని,విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తండావాసులతో మమేకంగా ఆప్యాయంగా కలిసిమెలిసి ఉండేవారని,తండాలోని కుటుంబాలో ఒక సభ్యునిగా సారి కలిసిపోయారని వారు విద్యార్థులకు తండకు చేసిన సేవలను జీవితకాలం గుర్తుపెట్టుకుంటామన్నారు.బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు కుమార్ సార్ మాట్లాడుతూ....జీన్య తండా వాసులు,యువకులు పూర్వ విద్యార్థుల చూపించిన ప్రేమ ఆప్యాయతను చూసి మైమర్చిపోయానని ఈ తండాలోనే పూర్తి పదవి కాలం చేసే అవకాశం వస్తే బాగుండేదని 12 సంవత్సరాల అనుబంధం ఈ తండాతో ఏర్పడిందని జీన్య తండా పాఠశాల గా కాకుండా కుటుంబంగా భావించుకొని పనిచేశానన్నారు.విద్యార్థుల ఎదుగుదలే ఉపాధ్యాయునికి ఎలకట్టలేని ఆనందమని ఐదో తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో ఈ 12 సంవత్సరాల్లో ఏ ఒక్క విద్యార్థి కూడా ప్రైవేటు పాఠశాలకు వెళ్లకుండా ఐదవ తరగతి వరకు ఈ పాఠశాలలోనే నేర్చుకున్నారన్నారు. గురుకులాలు, మోడల్ స్కూల్లో ప్రవేశాల ఎంట్రెన్స్ ఎగ్జామ్ లకు పోటీపడి సీటు సాధించే విధంగా విద్యను నేర్పించానన్నారు. విద్యార్థి దశలోనే తలవంచుకొని పుస్తకాలను చదివితే భవిష్యత్తులో అందరూ మనల్ని ఆప్యాయంగా పలకరించే స్థాయికి సన్మాన పడతామన్నారు. జీన్య తండాలోని ప్రజలు మర్యాదస్తులు, శ్రమజీవులు ఎవరి జోలికి గొడవకు పోకుండా కష్టపడి పని చేసుకుంటారన్నారు.ఈ తండా నుండి భౌతికంగా దూరంగా ఉన్న ఎల్లప్పుడూ తండా అభివృద్ధి కోసం ఆరాటపడుతూ ఉంటానని, విద్య, వైద్య,సామాజిక, న్యాయపరంగా తండా వాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.ప్రతి సంవత్సరం వినాయక చవితి కోసం 1000 రూపాయల చందాను విరాళంగా ఇస్తానన్నారు.తండా ప్రజలతో విడదీయరాని బంధం ఏర్పడిందని భావోద్వేగంతో కన్నీటితో తండాను వీడి వెళుతున్నానన్నారు. జ్ఞాపకంగా విద్యార్థులకు టిఫిన్ బాక్స్,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బానోత్ నవీన్ నాయక్,మాలు నాయక్,రఘునాయక్,భావ్ సింగ్,వెంకన్న,సుమన్, పూర్వ విద్యార్థులు,తండా వాసులు,యువకులు, అంగన్వాడీ టీచర్,పూర్వ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు గుగులోత్ రాందాస్,రవీందర్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

### పసునూరి కుమార్ సార్ ఆశయాలను సాధిస్తాం: ప్రధానోపాధ్యాయులు రాందాస్

జీన్య తండాలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన గుగులోత్ రాందాస్ మాట్లాడుతూ...12 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడు ఒకే చోట పని చేయడం అదృష్టమని, తండావాసులు, పూర్వ విద్యార్థులు కుమార్ పై చూపించిన ప్రేమ ఆప్యాయతను కళ్లారా చూశాను కావున సలహా సూచనలు తీసుకుని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను అందజేసి వాళ్ల భవిష్యత్తును చక్క దిద్దే విధంగా విద్యా బోధన చేస్తామన్నారు. తండా ప్రజల ఆప్యాయత అనురాగాలను అందుకుంటామన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి

### - డయల్ 100 ఫోన్ రాగానే స్పందించాలి
### - ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలి




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్12:** కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య,జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది.పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియ జేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు,రూరల్ సీఐ సర్వయ్య,కేసముద్రం ఎస్సై మురళీధర్,సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టులో లైబ్రరీ దినోత్సవ సందర్భంగా కొత్త క్రిమినల్ చట్టాల ఉచిత పుస్తక పంపిణీ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్12:** రంగారెడ్డి జిల్లా భారసోసియేషన్,తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు వై.కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త క్రిమినల్ చట్టాల ఉచిత పుస్తక పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి అయినటువంటి శశిధర్ రెడ్డి,రాపోలు భాస్కర్,జనరల్ సెక్రెటరీ కృష్ణ గుల,లైబ్రెరీ సెక్రెటరీ రాములు ఇతర అడ్వకేట్లు పాల్గొని విజయవంతం చేశారు.పుస్తకం పంపిణీ కార్యక్రమంలో జిల్లా జడ్జి శశిధర్ రెడ్డి, రాపోలు భాస్కర్, రంగారెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.కొండల్ రెడ్డి మాట్లాడుతూ.... భారతదేశంలో ప్రవేశపెట్టినటువంటి నూతన చట్టాలపై ప్రతి ఒక్కరికి అడ్వకేట్ లకు అవగాహన ఉండాలని సూచించారు. ఉచిత పుస్తక పంపిణీ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అడ్వకేట్లు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ ఏఈ

### - రూ.6వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్12:** హన్మకొండ లోని నక్కలగుట్ట ఎస్బిఐ బ్యాంకు ప్రాంతంలో రూ.6వేలు లంచం తీసుకుంటుండగా ఇరిగేషన్ ఏఈ గూగులోత్ గోపాల్ ఏసీబీకి పట్టుబడ్డాడు.పాలకుర్తి మండలం గుడికుంటతండా గ్రామ మాజీ ఎంపీటీసీ భానోత్ యాకు గతంలో చేసిన వర్కులకు ఇరిగేషన్ ఏఈ గోపాల్ రూ.10వేలు డిమాండ్ చేశారు.దీంతో బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో పక్క ప్లాన్ ప్రకారం రూ.6 వేలు తీసుకుంటుండగా పట్టుకున్నారు.ఏఈ గోపాల్ ప్రస్తుతం గుడికుంట తండా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి

### - తొలి అక్షరం మండల రిపోర్టర్ సిహెచ్ శ్రీనివాస్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు12:** నగరంలో తొలి వెలుగు జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని నర్సింహులపేట తొలి అక్షరం మండల రిపోర్టర్ చోడవరపు శ్రీనివాస్ కోరారు.సోమవారం ఆయన మాట్లాడు తూ... సమాజానికి నాలుగో స్థంభం గా పేరొందిన మీడియా రంగం లో పని చేస్తున్న జర్నలిస్ట్ లకు ప్రభుత్వం భరోసాగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎందరో జర్నలిస్ట్ లు ఆర్థిక స్థోమత లేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు వున్నాయనీ అన్నారు.ఆర్థిక సమస్యల తో ఆత్మహత్య చేసుకున్న యువ జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం తో పాటు 10 లక్షల ఎక్షగ్రెసియా ఇవ్వాలని ఆయన కోరారు.

## ఇరుగు అనిల్ న్యూడెమోక్రసిలో చేరిక

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు12:**మాస్ లైన్ పార్టీ సంయుక్త మండలల కార్యదర్శి ఇరుగు అనిల్ న్యూడెమోక్రసి లో చేరారు.సోమవార మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ ఆద్వర్యంలో పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల బంజారా గ్రామంకు చెందిన ఇరుగు అనిల్ తన చిన్న తనం నుండి విప్లవ భావలకు ఆకార్షితుడై చిన్నతనం నుండి అప్పటి న్యూడెమోక్రసి పార్టీలో కొనసాగుతూ అంచేలాంచెలుగా ఎదిగి చీలిక సందర్భంగా మాస్ లైన్ పార్టీ వైపు నిలిచి ఆ పార్టీ కి నర్సింహులపేట,దంతలపల్లి,నెల్లికుదురు సంయుక్త మండలాల కార్యదర్శి గా,పివైఎల్ రాష్ట్ర నాయకులు గా ఎదిగిన ఈ ప్రాంతంలో ఈ పార్టీ కి ఆదరణ లేదని గ్రహించి ఆ పార్టీకి రాజీనామా చేసి పార్టీలో చేరడం జరిగిందని ఇరుగు అనిల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుజ్జ దేవేందర్,చారి హరీష్ లు పాల్గొన్నారు.



# కమిషన్ల కోసమే బ్లాక్ లిస్టులో పెట్టకుండా రాష్ట్ర సర్కార్ "మేఘా"కు కొమ్ముకాస్తోంది

**- కాంగ్రెస్‌కు మెఘా ఇంజనీరింగ్ కంపెనీ కామధేనువుగా మారింది - సుంకిశాల ఘటనకు మెఘా సంస్థదే బాధ్యతని చెబుతున్న వాటర్ బోర్డు - మేఘా కంపెనీపై రాష్ట్ర సర్కార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు - రాష్ట్ర సర్కార్ కు, ప్రజలు,ప్రాజెక్టుల కంటే కమీషన్లపైనే ఎక్కువ దృష్టి పెడుతోంది - మేఘా కంపెనీపై గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు ఇప్పుడు మౌనం ఎందుకు? - మాజీ సీఎం, తాజా సీఎం మధ్యలో మేఘా కలిసి రాష్ట్రాన్ని దోపిడి చేస్తున్నారు - మేఘా సంస్థపై చర్యలు తీసుకుని, బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి - తప్పు జరిగితే కేంద్ర సంస్థ షోకాజ్ ఇచ్చింది - రాష్ట్ర సర్కార్ ఎందుకివ్వడం లేదు - మేఘాపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన, పోరాటం చేస్తాం - బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్12:** కోట్లాది రూపాయాల ప్రజాధనం,ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోన్న మేఘా ఇంజనీరింగ్ సంస్థపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర సర్కార్ ఎందుకు వెనకంజ వేస్తోందో అర్థం కావడం లేదని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలిన ఘటనకు పూర్తి బాధ్యత నిర్మాణ సంస్థ



మెఘా ఇంజనీరింగ్ కంపెనీదే అని వాటర్ బోర్డు చెప్పున్నప్పటికీ, ప్రభుత్వం ఇంకా ఎందుకని ఆ కంపెనీపై చర్యలు తీసుకోకుండా వెనకాడుతోంది.మెఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలన్న ప్రతిపక్షాల డిమాండును ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు.ఎందుకు మోఘా కంపెనీని ఉపేక్షిస్తోందని ఏలేటి ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సుంకిశాల ప్రాజెక్టుపై ప్రేమ కంటే దాని ద్వారా వచ్చే కమిషన్లపైనే ఆసక్తి ఎక్కువ.అందుకే ప్రాజెక్టు కాంట్రాక్టరయిన మెఘా కంపెనీ నాసిరకం పనులు చేస్తున్నా, రిటేనింగ్ వాల్ పడిపోయినా పట్టించుకోకుండా వెనకేసుకు వస్తున్నారు.మెగా ఇంజనీరింగ్ సంస్థ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిందని ప్రతిపక్షంలో ఉండగా రేవంత్ రెడ్డితో సహా పలువురు కాంగ్రెస్ పెద్దలు ఆరోపించారు.మరి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పెద్దలు ఎందుకని మెఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టలేదు.కమిషన్లకు ఆశపడి కాంగ్రెస్ సర్కారు మెఘా ఇంజనీరింగ్ సంస్థను వదిలేయడంతోనే ఇపుడీ సుంకిశాల ప్రమాదం జరిగింది.ముందే చర్యలు తీసుకుని ఉంటే ఈ ఘటన జరిగేదేకాదు.ఇంత జరుగుతున్నా మొన్ననే అమృత్ స్కీములో కేంద్రం ఇచ్చిన నిర్మాణ పనులను కూడా రాష్ట్ర సర్కారు మెఘా ఇంజనీరింగ్ సంస్థకే కట్టబెట్టింది. ఇపుడు సిఎం సొంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణ పనులను కూడా మెఘా కంపెనీకే ఇచ్చే అవకాశం ఉంది.నాసిరకం పనులు చేస్తున్న మెఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టకుండా ఇంకా నిర్మాణ పనులు ఎందుకు ఇస్తున్నట్టు కమిషన్ల కోసమే కదా అని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెసు సర్కారు నడుస్తోంది.తెలంగాణ రాష్ట్రం కాంట్రాక్టర్లకు భోజ్యమైంది.ప్రభుత్వం ఏదైనా పెత్తనం మాత్రం మెఘా కంపెనీదే అవుతోంది.వేల కోట్ల ప్రజాధనం కాంట్రాక్టర్ల పాలవుతోంది.కాంగ్రెసుకు మెఘా ఇంజనీరింగ్ కంపెనీ కామధేనువుగా మారిందని ఆరోపించారు మహేశ్వర్ రెడ్డి.త్వరలో జరగనున్న మహారాష్ట్ర,హర్యానా,ఝూర?ండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫండ్ కోసమే ఇపుడు మెఘా కంపెనీకి సీఎం రేవంత్ రెడ్డి వంత పాడుతున్నారు.అందుకే సుంకిశాల ప్రాజెక్టులో నాసిరకం పనులు చేయడంతో పాక్షికంగా ప్రాజెక్టు కూలినప్పటికీ మెఘా కంపెనీపై చర్యలు తీసుకోకుండా సిఎం రేవంత్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారు. **మహేశ్వర్ రెడ్డి చేసిన డిమాండ్స్:** తన నిర్లక్ష్య వైఖరితో సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలడానికి కారణమైన నిర్మాణ సంస్థ మెఘా కంపెనీని తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలి.జరిగిన నష్టాన్ని పూర్తిగా మెఘా కంపెనీతోనే భర్తీ చేయించాలి. ఆ మేరకు కంపెనీపై పెనాల్టీ విధించాలి.క్రిమినల్ నెగ్లిజన్స్ కింద కంపెనీ పెద్దలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలిన ఘటనతో పాటు ఇతరత్రా మెఘా కంపెనీ తప్పిదాలపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించాలి.తక్షణమే మెఘా కంపెనీపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే, ఇటు మెఘా కంపెనీపై అటు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై న్యాయపోరాటం చేస్తాం.

# సర్పంచులు లేక కలతప్పిన గ్రామాల పాలన

**తొలి అక్షరం/చెన్నరావుపేట(నర్సంపేట),ఆగస్ట్12:** పడకేసిన గ్రామాల పాలన సర్పంచులు లేక పట్టించుకునే నాధుడే లేక వెలబోతున్న గ్రామాలు. పేరుకే స్పెషల్ అధికారుల పాలన తప్ప పరిపాలనఏమి స్పెషల్ లేదు అంటూ వాపోతున్న జనం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు గ్రామాల లో ఎక్కడి చెత్త అక్కడే ఎక్కడి అపరి శుభ్రత అక్కడే ఉంది అసలే వర్షాకాలం అవడం విషజ్వరాలు అధికంగా అవడం రోడ్లకు ఇరువైపులా చెట్లు బార్లా పెరిగి పోవడం రాత్రివేళల్లో ప్రజలు దూరప్రాం తాల ప్రయాణాలు చేసి తిరిగి పొద్దు పోయాక ఇళ్లకు తిరిగిరావాలి అంటే వీధిలైట్లు సరిగా లేకపోవడం విషసర్పా లు విషకీటకాలన్నీ రోడ్ల పై తిరు గుతూ వాటి వల్ల ప్రమాదాలను ఎదుర్కొంటూ తీవ్ర ఇబ్బందులను గురిఅవుతు న్నారు అలాగే రోగాలకు కారకాలైన దోమలు డెంగీ,మలే రియా,చికెన్ గునియా, టైఫాయిడ్,లాంటి అనేక సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన లేక అమాయక ప్రజలు ఆస్పత్రుల పాలవుతూ డబ్బుల ని కొంతమంది తమ ప్రాణాలని కోల్పోవడం జరుగుతుంది.అలాగే గతంలో దోమల నివారణకు మన పొగను వేసే వారి ని రోడ్డులకు ఇరువైపులా తీరికపోయిన పిచ్చి మొక్కలను చెత్త చెదాన్ని పారిశుద్ధలతో శుభ్రం చేయించే



వారిని బాధ్యతా యుతమైనటు వంటి పరిపాలనను కొనసాగించేవారని కానీ నేడుగ్రామాల లో అంతగా స్పెషల్ అధి కారుల పాలన లేదని కేవలం వారు నామ మాత్రం గానే పాలనను కొనసాగించడం జరుగుతుంది. అంతే తప్ప గ్రామ సర్పంచ్ లాగ చాటంత భారతాన్ని నెత్తిన వేసుకొని ఇటువంటి బరువు బాధ్యతలను అంతగా వారు తీసుకోలేక పోతున్నారనేదివాస్తవం అంతేకాకుండా ప్రభుత్వ అధికారులచే వానాకాలం లో అవగాహన కార్యక్రమాలు క్యాంపులు ఉచిత మందుల పంపిణీలు వివిధ రకాల రోగాలపైన వాటి వ్యాప్తికి నివారణ పైన అవగాహనసద స్సులను ఏర్పాటు చేయించకపోవడం వంటి అనేక కారణాల రీత్యా గ్రామాల ప్రజలు తీవ్రఇబ్బందు లకు గురికావాల్సి వస్తుంది. అయితే గ్రామాల్లోని ప్రజలు గ్రామ పెద్ద లేకపోవడం వల్ల ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది అనే వాస్తవం వారికి ఇప్పుడిప్పుడే అర్థ మవు తున్నట్లుగా ఉంది.అయితే ఇక్కడ ప్రభుత్వం ప్రకటించిన పాత రిజర్వేషన్ ప్రకారమే అన్న క్లారిటీ రావడంతో కొంతమంది మాత్రమే ప్రజల పైన సమస్యల పైన విన సొంపుగా ఉంటూ ఉన్నారు.కానీ వారు పోటీలో నిలిచిన అవకాశం వస్తుందో రాదో అనేటువంటి భయంతో జోబులో నుంచి డబ్బులు ఖర్చు పెట్టే ధైర్యంచేయ లేక వెనుకడుగు వేయవలసి వస్తుంది ఏది ఏమైనా గ్రామాల్లోని ప్రజలు గ్రామ పెద్ద లేని కారణం చేత సతమత మవుతున్న టువంటి సందర్భాలు ఒక్కొక్కటిగా చెప్పు కుంటూ పోతే అనేకంగా ఉన్నాయి అనేది వాస్తవం.ఏది ఏమైనా సర్పంచ్ ఎన్నికలు త్వరగా వచ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండ వుండాలని కోరుకుంటున్నారు అనేది వాస్తవం.

# మహిళలకు శుభవార్త తెలిపిన టిఎస్ఆర్టిసి

### - తొర్రూర్ డిపో మేనేజర్ వి.పద్మావతి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు12:**రాబోయే రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని రాఖీలను రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పంపుకునేందుకు టిఎస్ఆర్టిసి చేస్తున్న అమలులో భాగంగా తొర్రూర్,పట్టణ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు,సోదర,సోదరీ మణులకు టిఎస్ ఆర్టీసీ శుభవార్త తెలిపిందని తొర్రూర్ డిపో మేనేజర్ వి.పద్మావతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దూర ప్రాంతాలలో సుదూర ప్రాంతాలలో నివాసముం టున్న సోదర సోదరీమణులు రాలేకపోతున్న వారికి రాఖీలతో పాటు స్వీట్ బాక్సులను బహుమతులను,ఇతర సామా గ్రిని వారి, వారి నివాసాలకు పంపుకునేందుకు వారి అనుబంధాన్ని ఆప్యాయత, అనురాగాలను పంచుకునేందుకు సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పేందుకు వారి కనుగుణంగా టిఎస్ ఆర్టీసీ తమ వంతు సహాయంగా కార్గో సర్వీస్సు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఇందుకోసం ఆయా బస్ స్టేషన్లలో ప్రత్యేక కౌంటర్లను కూడా ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు వరంగల్ ఖమ్మం జిల్లాల కార్గో ఇన్చార్జ్ ఏటీఎం పవన్ కుమార్ తెలిపారు.ఈ అవకాశం తొర్రూర్,పెద్దవంగర,రాయపర్తి, కొడకండ్ల, పాలకుర్తి మండలాలకు చెందిన మహిళలే కాకుండా పరిసర గ్రామాల మహిళలు కూడ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్నాచెల్లెళ్ల అనురాగాన్ని ఆప్యాయతలను పంచుకునేందుకు సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పేందుకు, రాఖీలను పంపుకునేందుకు ఆసక్తి గలవారు కార్గో బుకింగ్ కై ఏటీఎం పవన్ కుమార్ తొర్రూర్ బస్ డిపో కార్గో ఇంచార్జ్ చైతన్య కుమార్ నంబర్ కు 9154298766 సంప్రదించవచ్చని,సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు సహకరించెందుకు ముందుకు రావాలని వారు కోరారు.

# బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు

**- పాఠశాలలు దేవాలయాలు సమీపంలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు**

**- ఎక్సైజ్ సీఐ చంద్రమౌళి,ఎస్సై గురు ప్రసాద్**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు12:** పాఠశాలలు,దేవాలయాలు సమీపంలో మద్యం విక్రయ విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ చంద్రమౌళి,ఎస్సై గురు ప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలోని పిండిపోలు, దమ్మాయి గూడెం మేకల తండా చంద్రు తండా మేడిద పల్లి బీరోలు సుబ్లేడ్ బచ్చోడు బచ్చోడు తండ కాకరవాయి సోలిపురం పీక్య తండా మంగ్య తండా ఆయా గ్రామాలలో సోమవారం మూడు షాపులపై ఎక్సైజ్ శాఖ పోలీసులు దాడులు చేసినట్లు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పిండిపోలు దమ్మాయిగూడెం,గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు బెల్ట్ షాపులపై దాడి చేయగా దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తమ బెల్ట్ షాప్ లలో విక్రయిస్తున్న 29.71 లీటర్ల మద్యాన్ని పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రమౌళి,ఎస్సై గురు ప్రసాద్ తెలిపారు. మండలంలో అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ చంద్రమౌళి హెచ్చరించారు.



# రూ.31,532 కోట్ల పెట్టుబడులు

**- దాదాపు 30,750 కొత్త ఉద్యోగాలు**

**- 19 కంపెనీలతో సంప్రదింపులు..ఒప్పందాలు**

**-విజయవంతంగా ముగిసిన అమెరికా పర్యటన**

**- దక్షిణకొరియాకు బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్12:** ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతమైంది. తెలంగాణలో పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి.ఈ పర్యటనలో రూ.31532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించింది.అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన లభించింది.ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి.దీంతో రాష్ట్రంలో 30750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు లతో కలిసి ప్రభుత్వ అధికారుల బృందం ఈ నెల 3వ తేదీన అమెరికా పర్యటనకు బయల్దేరింది.ముఖ్యమంత్రి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు యాభైకి పైగా బిజినెస్ మీటింగ్,మూడు రౌండ్ మీటింగ్లలో పాల్గొంది.ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్,ఫార్మా,లైఫ్ సైన్సెస్,ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు,ఐటీ ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి.ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కాగ్నిజెంట్,చార్లెస్ స్వాబ్, ఆర్సీసియం కార్నింగ్, ఆమ్జెన్, జొయిటిస్,హెచ్సీఏ హెల్త్ కేర్, వివింట్ ఫార్మా,థర్మో ఫిసర్,ఆరమ్ ఈక్విటీ, ట్రైజిన్ టెక్నాలజీస్,మోనార్క్ ట్రాక్టర్ కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు,కొత్త కేంద్రాలు నెలకొల్పేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి.వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పుకోదగ్గ మైలు రాయిగా నిలిచింది.ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ఈ పర్యటనలో యాపిల్, గూగుల్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలతో, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతోనూ చర్చలు జరిపింది. శనివారం అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని ముఖ్యమంత్రి దక్షిణ కొరియాకు బయల్దేరారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..తమ బృందం అమెరికా పర్యటనపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలతో సంప్రదింపులు,చర్చలతో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త భాగస్వామ్యానికి నాంది పలికిందని అన్నారు.స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు,అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలకు అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించిందని అన్నారు.తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా,రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు



రాష్ట్రంలో పెట్టుబడులకు తరలిరావటం శుభసూచకమని అన్నారు. అమెరికా వ్యాపార సామ్రాజ్యానికి తెలంగాణను సరికొత్తగా పరిచయం చేయగలిగామని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.రాష్ట్రంలో వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు,ప్రభుత్వం అందించే సహకారాన్ని చాటిచెప్పేందుకు ఈ పర్యటన సత్ఫలితాలను అందించిందని అభిప్రాయపడ్డారు. దీని ప్రభావంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ధ్యేయం

**- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్**

**- ఆర్ కే పల్లి గ్రామస్తుల సౌకర్యర్థం నూత బస్ ప్రారంభం**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు12:** ఎన్నికలలో హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం మని శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఆన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుట కోసమేనెల్లికుధురు మండల కేంద్రంలోని రాజులకొత్తపెల్లి గ్రామం




నుండి నెల్లికుదురు వరకు వెళ్లే నూతన ఆర్టీసీ బస్ ను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట విధంగా మళ్లీ ప్రారంభించామన్నారు.ప్రజలు ఏదైనా దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఎలాంటి సౌకర్యం లేకుండా ఇబ్బందులు పడుతున్న విషయం ఆనాడు నా దృష్టికి తీసుకురావడం జరిగింది గెలిసిన 7నెలల వ్యవధిలోనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఈ బస్సును ప్రజల కోసం ఏర్పాటు చేశానన్నారు.అదేవిధంగా విద్యార్థులు ఈ బస్సు సౌకర్యాన్ని చక్కగా వినియోగించుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట డిపో మేనేజర్ శివ ప్రసాద్ ఎంపీటీ పద్మ నెల్లికుదుర్ ,ఇనుగుర్తి మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ కురెల్లి సతీష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎధల్ల యాదవ రెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్య క్షులు బాలాజీ నాయక్ జిల్లా కార్యదర్శి లక్ష్మారెడ్డి జిల్లా నాయకులు నాయిని సత్యపాల్ రాచ వెంకట్ రెడ్డి నేలకుర్తి వెంకట్ రెడ్డి పట్నం శెట్టి నాగరాజు ఎడమ ల రామచంద్ర రెడ్డి జక్కిరెడ్డి రామచంద్ర రెడ్డి గోవర్ధన్ రెడ్డి వెంకన్న తూళ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష

**- లక్ష రూపాయల పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు**

**- ఎస్సై అరుణ్ కుమార్‌కి కోర్టు కానిస్టేబుల్ సురేందర్‌కి ఉన్నత అధికారుల అభినందనలు**

**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు12:** మండల కేంద్రంలో ని గత సంవత్సరం ఒక గ్రామంలో ఒంటరిగా ఉన్న ఒక బాలిక (మైనర్) పై రఘుపతి అనే వ్యక్తి అత్యా చారయత్నాని కి ప్రయత్నిస్తూ ఉండగా వెంటనే అది గమనించిన బాలిక తల్లి తండ్రుల సదరు వ్యక్తిని పట్టుకోవడానికి వచ్చిన తల్లిదండ్రులను చూసి అక్కడ నుండి పారిపోయాడు.వెంటనే తల్లి తండ్రులు చెన్నారావుపేట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సైమహేం దర్ ఫోక్సోచట్టం క్రింద నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.ఆ తర్వాత ఆ ఘటనకు సంబంధించిన పూర్తి ఆధా రాలను సేకరించి కోర్టు ముందు హాజరు పరచడంజరిగింది.కోర్టు పలు విచారణలు అనంతరం ఫస్ట్ అడిషనల్ జడ్జి ప్రేమలత రెడ్డి నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించి 1000 జరిమానావేశారు అలాగే బాధితురాలికి లక్ష రూపాయల పరిహారం అందించాల్సిందిగా ఆదేశించ దంజరిగింది.నిందితుడికి శిక్ష పడుటకు కృషి చేసిన చెన్నారవుపేట చెన్నారావు పేట ఎస్సై గూడ అరుణ్ కుమారుని,కోర్టు కానిస్టేబుల్ సురేందర్ నీ ఉన్నతాధికారు లు అభినందించడం జరిగింది.




# సత్యమన్న సేవలు చిరస్మరణీయం

**- ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 29వ వర్ధంతి - పూల మాల వేసి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ - మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్**

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,ఆగస్టు12:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే యం, సత్యనారాయణ (ఎర్ర సత్యం) 29 వ వర్ధంతి సందర్భంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ వెనుక ఉన్న ఎర్ర సత్యం మెమోరియల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం బాబీ స్ట్రీట్, జడ్చర్ల కావేరమ్మ పేట గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేద కోసం మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం సేవలు మరువలేనివి అని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. సత్యమన్న అందరి వాడని కులమతాలకు పార్టీలకు అతీతంగా సత్యమన్న వర్ధంతి సందర్భంగా పాల్గొన్న అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.29 సంవత్సరాలు గడిచినా ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన నేత సత్యమన్న అని పేర్కొన్నారు.సత్యమన్న ఆశయ సాధనకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్టియుతోనే సాధ్యం

**- జిల్లా కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి**



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్టు12:** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి వున్న ఏకైక సంఘం పీఆర్టియు తోనే సాధ్యం మని జిల్లా కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి అన్నారు.సోమవారం పిఆర్టియు సభ్యత నమోదు మండల అధ్యక్షులు శౌంటి రెడ్డి యుగంధర్ రెడ్డి ఆద్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. పీఆర్టీయు ఆద్వర్యంలో సర్వీస్ రూల్స్ సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు. కాగా పెండింగ్ బిల్లుల బకాయిలు సెప్టెంబర్ లోపు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశా లలను సందర్శించి సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పెరుమాండ్ల రమేష్, బొమ్మరతి సాయిలు,జిల్లా మండల బాధ్యులు నర్సింహరెడ్డి, శ్రీనివాసరెడ్డి,సాయి ప్రసాద్,ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సత్యేశ్వర సేవా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,ఆగస్టు12:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ 7 వ వార్డు లో ఉన్న సత్యేశ్వర సేవా ఆశ్రమం లోని అనాధలకు మానసిక,దివ్యాంగులకు సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. జడ్చర్ల సత్యం విద్యాలయం చైర్మన్ జీనురాల సత్యం , వారి సోదరులు జీనురాల చంద్రశేఖర్, మరియు జీనురాల ఉమేష్ రాజ్,వారి తల్లిదండ్రులు జీనురాల వెంకటమ్మ ,నారాయణ ,అశోక్ వర్ధంతి సందర్భంగా సుమారు 100 మంది అనాధలకు,దివ్యాంగులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆశ్రమం నిర్వాహకులు అన్నదాతలైన సత్యం, చంద్రశేఖర్ లను శాలువాలతో సన్మానించారు. జీనురాల సత్యం,చంద్రశేఖర్ మాట్లాడుతూ...అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని స్వర్గీయులైన మా మాతృ పితృ మూర్తులు మా సోదరుడు అశోక్ జ్ఞాపకార్థం అన్నదాన చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు.పుట్టినరోజు వేడుక లు, పెళ్లిరోజు వేడుకలు అంటూ ఎన్నో వృధా ఖర్చులు చేస్తూ ఉంటాం కానీ ఇలా ఆశ్రమంలో ఒక పూట అన్నదానం అందించి వారి ఆకలి తీర్చడం వలన ఎంతో పుణ్యం దక్కుతుందని అన్నారు.అభాగ్యులను, అనాధలను, వృద్ధులను, మతిస్థిమితం లేని వారికి ఆశ్రయం కల్పిస్తున్న సత్యేశ్వర సేవా ఆశ్రమం నిర్వాహకుల సేవలు ఎంతో గొప్పవని ఆశ్రమ నిర్వాహకులకు తమ వంతు సహాయంగా బియ్యం, లేదా నిత్యవసర సరుకులు, కూరగాయలు గాని అందించి ప్రోత్సహించాలని అన్నారు.

## ఖమ్మం ఖిల్లాను పరిశీలించిన ఎంపీ రఘురాంరెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్12:** ఖమ్మం నగరం నడిబొడ్డున ఉన్న చారిత్రక ఖిల్లా ను ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం పరిశీలించారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ఖిల్లాను ఎక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఖిల్లా పైకి రోప్ వే ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని ప్రకటించారు.ఇది పూర్తయితే రాష్ట్రంలో మంచి పర్యాటక కేంద్రం గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖిల్లా పైన కలియతిరిగి చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలపై మంత్రులు, ఎంపీ చర్చించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిద్రలేచింది మొదలు పనిలో నిమగ్నమవ్వాలి

**- ఏ గ్రామ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలి - వ్యవసాయశాఖ ఏఈవోలకూ ఇదే వర్తిస్తుంది - ఖచ్చితంగా వారి పరిధిలోని క్లస్టర్లోనే ఉండి పనిచేయాలి - వచ్చే సోమవారం నాటికి ఇది అమలుకావాలి - గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరి - వారి పనితీరును ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ),ఆగస్ట్12:** నిద్రలేచింది మొదలు పనిలో నిమ్మగమవ్వాలి ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండి పనిచేయాలి.అప్పుడే గ్రామంలో నెలకొన్న సమస్యలు స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పలు పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదుల అందాయి.మొదటి తప్పుగా మందలించి వదిలేయడం జరుగుతుంది.ఇదే పునరావృతం అయితే ఊరుకునేది లేదు.వారికి ట్రాన్స్ ఫర్ అనేది ఉండదు.శాఖాపరమైన చర్యలకు పూనుకోవాల్సి ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గ్రామ కార్యదర్శులను హెచ్చరించారు. అలాగే వ్యవసాయ శాఖ ఏఈవోలు కూడా వారు పనిచేసే క్లస్టర్ పరిధిలోనే నివాసం ఉండాలని సూచించారు.ఓ గ్రామంలో నివాసం ఉంటూ మరో గ్రామంలో లేదా వేరే మండలం నుంచి ఇంకో మండలంలోని ఏదైనా గ్రామంలో పనిచేసే వారు తక్షణమే వారు పనిచేసే గ్రామాలకు నివాసం వెళ్లాలని ఆదేశించారు.వారం రోజుల్లోగా ఇది అమలు కావాలని డీపీవోకు సూచించారు.ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఖరీఫ్ పంటల సాగు, పారిశుద్ధ్యం,అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తొలుత నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శుల నుంచి ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రతి గ్రామ పంచాయతీల్లో డైనమిక్ గా పనిచేసే కార్యదర్శులను నియమించాలన్నారు.ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా లాంటి మేజర్ గ్రామ పంచాయతీల్లో అవసరాన్ని బట్టి మరో పంచాయతీ కార్యదర్శిని కూడా నియమించాలని సూచించారు.రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.పలువురు సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి పాఠశాలలకు 200మీటర్ల లోపు కూడా మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చారని వాటి వివరాలను సేకరించి వారిపై చర్యలకు ఉపక్రమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ప్రజలను వేధిస్తే....టార్గెట్ చేస్తా:** ఎవరి పని వారు చేసుకుంటూ పోతే ఎవరిని మందలించనని కానీ ఏదైనా పనికోసం ప్రజలు ఆయా గ్రామల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది దగ్గరికి వచ్చినప్పుడు వారికి ఆ పనిచేయకుండా వారి దగ్గర ఏదైనా ఆశించి ఇబ్బందులకు గురిచేసినట్లు తన దృష్టికి వస్తే ఆ సిబ్బందిని కానీ ఆ అధికారిని కానీ ఖచ్చితంగా టార్గెట్ చేస్తానని హెచ్చరించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని,అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు.అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అంగన్ వాడీలు, ఆశావర్కర్లను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ తన సొంత ఖర్చుతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని త్వరలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బందితో మాట్లాడుతూ....రైతు రుణమాఫీ ఎంతమందికి అందింది.ఇంకెంతమందికి అందాలనే జాబితాను రూపొందించాలన్నారు. అందనివారికి ఏ రిమార్క్ కింద అందలేదో అనేది కూడా చెప్పాలన్నారు.పామాయిల్ సాగు, ఖరీఫ్ పంటలపై దృష్టిసారించాలని సూచించారు.రైతు వేదికల వద్ద రైతు సోదరులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్,జెడ్పీ సీఈవో,డీపీవో,డీఎల్ పీవో, ఎంపీడీవోలు,ఎంపీవోలు,పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు,ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు,ఇతర శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో సొంత భవనాలు ఏర్పాటు చేయాలి

**- ప్రజావాణిలో ఫిర్యాదు**




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు12:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులకు అర్జీలు సమర్పించారు. తిరుమలయపాలెం ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ విజయనిర్మల,తహసీల్దార్ పివి రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు.మండల పరిధిలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో కొన్ని సొంతభవనాలు కొన్ని అద్దె భవనాలో గత ప్రభుత్వంలో కొన్ని అంగన్వాడీ సెంటర్లకు బిల్డింగులు మంజూరు అయి ఉన్నాయి (తిరుమలాయపాలెం కొక్కిరేణి ఎర్రగడ్డ) వీటిలో కొన్ని నిర్మాణ పనులు మొదలుపెట్టి 80 శాతం పూర్తి చేశారు మిగిలిన పనులు కిటికీలు తలుపులు కింద ఫ్లోరింగ్ చేయలేదు తద్వారా వాడుకలో లేకుండా నిరుపయోగంగా ఉన్నాయి ప్రస్తుతం నడుస్తున్న అంగన్వాడీ సెంటర్లలో కరెంటు సదుపాయం లేదు అలాగే బాత్రూం సౌకర్యం కూడా లేదు అందువల్ల అంగన్వాడీలకు వచ్చే పిల్లలు మరియు గర్భిణీలు బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు కావున ఇట్టి సమస్యలపై స్పందించి అంగన్వాడీ బిల్డింగుల్లో మిగిలిపోయిన పనులు పూర్తి చేసి వాడుకులోకి తీసుకురావాలని తిరుమలాయపాలెం మండలం బహుజన్ సమాజ్ పార్టీ తరపున పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సంబంధిత శాఖల వారిగా పరిశీలన అనంతరం పరిష్కరించేందుకు కృషిచేస్తామని అధికారులు తెలిపారు.

## జర్నలిస్టు యోగి రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించిన పలు సంఘాల నాయకులు



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు12:** యువ జర్నలిస్టు యోగిరెడ్డి కి స్థానిక ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ లో చిత్రపటానికి నివాళులర్పించి సంతాప సభ నిర్వహించడం జరిగింది.ఈ సంతాప సభలో మహబూబాబాద్ జిల్లా ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు జలగం శేఖర్ మాట్లాడుతూ...యోగి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.అంత్యక్రియలకు వెళ్తున్న జర్నలిస్టులపై దుర్భాషలాడిన ఆర్టీసీ కండక్టర్ డ్రైవర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆర్టీసీ ఆర్ఎం ని కోరుచున్నాము.లేనియెడల అన్ని పక్షాలను కూడగట్టి ఆందోళన చేపడతామని డిమాండ్ చేశారు. ఈ సంతాప సభకు జర్నలిస్టులు అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,టిఆర్ఎస్ నాయకులు జనార్దన్ రాజ్, రాయిశెట్టి వెంకన్న,బీజేపీ నాయకులు పల్లె కుమార్, రంగు రాము గౌడ్,సీపీఐ హెూమ బిక్షపతి,బంధు మహేందర్,జర్నలిస్టు మహేష్,దళిత సంఘ నాయకులు మహంకాళి,మల్లేష్,ధర్మారపు నాగన్న, మంగళపల్లి బాలాజీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## లింగాల మణికుమార్‌నీ పరామర్శించిన జనసేన పార్టీ నాయకులు

**- జనసేన పార్టీ తరపున కొంత ఆర్థిక సహాయం అందజేత**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్12:** జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త అయిన తొర్రూర్ మున్సిపాలిటీ ఒకటో వార్డుకు చెందిన లింగాల మణికుమార్ తండ్రి లింగాల కృష్ణ మూర్తి ఇటీవల స్వర్గస్తులైనారు.జనసేన పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ వెల్తురి నగేష్ ఆదేశాల మేరకు సోమవారం వారిని వారి కుటుంబ సభ్యులను పరమార్శించి, వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపి జనసేన పార్టీ తరఫున కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షులు కొండ్లే ఉమేష్,మండల ప్రధాన కార్యదర్శి జక్కుల శంకర్ ప్రసాద్,మండల వైస్ ప్రెసిడెంట్లు గట్ల సతీష్,తొర్రూరు టౌన్ ప్రధాన కార్యదర్శి చింతల మధు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ గాడిపెల్లి సంతోష్,జన సైనికులు ఓరుగంటి ప్రవీణ్, దేవరకొండ భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలును వెంటనే పరిష్కరించాలని

**- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు12:** మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వినతి పిడిఎస్యు ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి ఆజాద్ మాట్లాడుతూ....విద్యారంగ సమస్యలు పరిష్కారంతోపాటు నియోజకవర్గానికి కేటాయించిన జేఎన్టీయూ కళాశాల భవన నిర్మాణాన్ని ప్రారంభించాలి, కూసుమంచి మండలంలో కేటాయించిన జూనియర్ కళాశాల పనులు ప్రారంభించాలని పాలేరు నియోజకవర్గానికి కేటాయించిన నర్సింగ్ కళాశాల భవన నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని పిండిపోలు ప్రభుత్వ కళాశాల లో భవనాలు సిదిలావస్థకు చేరుకున్నాయని వెంటనే కళాశాల సమస్యలు పరిష్కరించాలని పాలేరు నియోజకవర్గానికి కేటాయించిన జేఎన్టీయూ కాలేజ్ కి సొంత బిల్డింగ్ ఏర్పాటు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందాని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా జేఎన్టీయూహెచ్ బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు.పిండిప్రోలు గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ బిల్డింగ్స్ శిధిలావస్థకు చేరి విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు లేవని దానికి నిదర్శనమే బాయ్స్ అండ్ గర్ల్స్ టాయిలెట్స్ లేనందున విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారనీ కూర్చునేందుకు బెంచీలులేక విద్యార్థులు కింద కూర్చోవాల్సిన పరిస్థితి ఉందని వర్షం వస్తే జూనియర్ కాలేజీ నడిచే పరిస్థితి లేదని ఈ సమస్యలపై అనేక సంవత్సరాలు గా పిడిఎస్యు ఆధ్వర్యంలో అనే ఉద్యమాలు చేస్తున్న కనీసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారులు స్పందించడం లేదని గత ప్రభుత్వంపై అధికారులపై మండిపడ్డారు కావున తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జెఎన్టియుహెచ్ కి కూసుమంచి జూనియర్ కళాశాల నర్సింగ్ కాలేజీలకు నూతన భవనం నిర్మాణం పనులు ఏర్పాటు చేయాలని అలాగే పాలేరు నియోజకవర్గంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పిడిఎస్యు కార్యదర్శి వెంకటేష్,పాలేరు డివిజన్ అధ్యక్షులు గోకినపల్లి శ్రీకాంత్,పాలేరు డివిజన్ కార్యదర్శి వడ్లమూడి సతీష్ ,పిడిఎస్యు తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు రావిండ్ల గురుమూర్తి,చందు తదితరులు పాల్గొన్నారు.



# బీజేవైఎం ఆద్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు12:** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ఈనెల 12నుండి15 వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా సోమవారం తొర్రూర్ పట్టణంలో బీజేవైఎం తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో 500మందితో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు జాతీయ జెండాలు చేతబూని భారత్ మాతాకీ జై,వందేమాతరం అంటూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ గారు ధేశ ప్రజల హృదయాలలో దేశభక్తిని మరోసారి తట్టిలేపుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ ద్వారా ప్రతీ పౌరుడు తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారు అని,దీనిలో భాగంగానే ఈ రోజు దేశవ్యాప్తంగా యువ మోర్చా కార్యకర్తలు లక్షలాదిగా తరలి వచ్చి పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తమ ధేశ భక్తిని చాటుకోవాలని తెలిపారు.ఈ ర్యాలీలో బీజేవైఎం కాలేజీ అవుట్ రీచ్ జిల్లా కన్వీనర్ నూకల నవీన్,మీడియా కో కన్వీనర్ చెన్నబోయిన రాజు,బీజేపీ రాష్ట్ర జిల్లా మండల శక్తి కేంద్రం ఇంచార్జీలు,వివిధ మోర్చాల బాధ్యులు,బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్,పైండ్ల రాజేష్,మంగళపల్లి యాకయ్య,గట్టు రాంబాబు,గట్ల భరత్,జలగం రవి, గంధం రాజు,నడిగడ్డ సందీప్,విష్ణు,సిహచ్ విజయ్ కుమార్,కుమ్మరికుంట్ల శివ,తాటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బడులను పరిరక్షించుకోవాలి: టిఎస్యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్ట్12:** ప్రభుత్వ బడులను పరిరక్షించుకోవాలనీ టిఎస్యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అదేవిధంగా ఎస్టిఎఐ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యుటిఎఫ్,ఎస్టిఎఫ్ఐ జండాలను ఆవిష్కరించడం జరిగింది అనంతరం జిల్లా కోశాధికారి నాగమల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ...సంఘ నిర్మాతలు,పూర్వ నాయకత్వం కుటుంబానికన్నా సంఘ నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాలను సహితం వదులుకొని సంఘ పటిష్టతకు, ఎదుగుదలకు ఎంతో కృషి చేశారన్నారు. అప్పారి వెంకటస్వామి, దాచుడి రామిరెడ్డి, మైనేని వెంకటరత్నం వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రైవేటు మోజు పెరుగుతున్న సమయం నేడు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టి యందు ఉంచుకొని యుటిఎఫ్ నాయకత్వం, ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాలల బాగుకోసం నిబద్ధతతో పనిచేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యత సమాజం,ప్రభుత్వంతో పాటు ఉపాధ్యాయులపై మరింత బాధ్యత ఉందని గుర్తు చేశారు.యుటిఎఫ్ సమాజాభివృద్ధి, విద్యా వికాసం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయులు అనుభవిస్తున్న సౌకర్యాలలో కీలక భూమిక పోషించింది యుటిఎఫ్ సంఘమే అన్నారు. సంఘాలు పెట్టుకునే హక్కును సాధించడంలో చెన్నుపాటి లక్ష్మయ్య పాత్ర కీలకమైనది అన్నారు. పాఠశాల విద్యా వ్యవస్థను సరి చేయడంలో పర్యవేక్షణ వ్యవస్థ ది ప్రధాన పాత్ర అని డీఈఓ,డిప్యూటీ ఈవో, ఎంఈఓ ఖాళీలను వెంటనే భర్తీ చేసి వ్యవస్థను గాడిలో పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు,నరసింహుల పేట, దంతాలపల్లి,నెల్లికుదురు మండలాల బాధ్యులు ఎండి రఫీ, వెంకటేశ్వర్లు,యాకయ్య,రాయలు, చైతన్య, పార్వతి, నాగు మీరా,విజయ్, లింగరాజు,రంజిత్, శేఖర్,యాకూబ్, జనార్ధన్, వర కుమార్,వెంకన్న, సోమయ్య,కుమార్,రవి తదితరులు పాల్గొన్నారు.

